# మినీ కథ

## దెయ్యం




సుశీల భర్త ఆఫీస్ పనిమీద ఢిల్లీ కేంపుకి వెళ్ళేడు. ఆ రోజు ఏమీతోచక సుశీల 'మంగళసూత్రం' అనే హిందీ సినిమాకి వెళ్ళింది. అదొక దెయ్యం కథ. వెళ్ళింది మ్యాటినీకే. కాని ఆ రాత్రి ఆ కథలో సంఘటనలే మెదులుతూ చాలాసేపటి వరకు నిద్ర పట్టలేదు. చివరకు రాత్రి పన్నెండు గంటలు దాటుతూ వుంటే నిద్ర పట్టింది. అలా కునుకు పట్టిందో లేదో క్రింద కాలింగ్ బెల్ మ్రోగడం మొదలు పెట్టింది. త్రుళ్ళిపడి లేచి గబగబ మేడమీద నుంచి క్రిందకు దిగి తలుపు తీసింది ధైర్యంగా. ఆశ్చర్యం-ఎవరూ లేరు! మగత నిద్రలో కాలింగ్ బెల్ మ్రోగి నట్లుఅనిపించిందనుకొని. నిజంగా కాలింగ్ బెల్ మ్రోగి వుండదనుకొని తలుపులు వేసి మెట్లు ఎక్కుతూ వుండగా కాలింగ్ బెల్ మళ్ళీ మ్రోగడం మొదలు పెట్టింది. ఒక్కసారి ఉలిక్కి పడింది. కలా నిజమా అనుకొని ఒకసారి వంటిమీద గిల్లుకొని చూసుకుంది. కల మాత్రం కాదు. ఒకవేళ దెయ్యం ఏమో! మళ్ళీ ధైర్యం తెచ్చుకొని తలుపు తీసింది. ఈసారి కూడా ఎవరూ లేరు. ఒకసారి గుమ్మందాటి బయటకు వచ్చి చూసింది. ఎవరేనా తమాషాచేసి తనని భయపెడుతున్నారేమోనని. భయపెట్టించదగ్గ సమయం కాదది. అప్పుడప్పుడు భర్త తనని భయపెట్టి తను ఉలిక్కిపడితే ఆనందించి ఆ వెంటనే దగ్గరకు తీసుకొని భయం పోగొడుతూ వుంటాడు. అయితే అతనదేరోజు కేంపుకి వెళ్ళేడు అంత తొందరగా తిరిగి వచ్చే అవకాశం లేదు. చుట్టూ చీకటిగా చాలా నిశ్శబ్దంగా వుంది. ఇలా అర్ధరాత్రి తలుపుతీసి ధైర్యంగా చుట్టూ చీకటిలో ఒక స్త్రీ చూడగలిగినందుకు తనకే ఆశ్చర్యం వేసింది. ఇంట్లోకివచ్చి తిరిగి తలుపువేసి మేడమెట్లు ఎక్కబోతూవుంటే కాలింగ్ బెల్ జోరుగా ఆగకుండా మళ్ళీ మ్రోగడం మొదలు పెట్టింది. అది వింటూనే పరుగులాంటి నడకతో భయంగా గదిలోకి వెళ్ళి మంచినీళ్ళు త్రాగి లైటు ఆర్పకుండానే మంచంమీద ఒణికిపోతూ కూర్చుంది. కాలింగ్ బెల్ చాలాసేపు మ్రోగి మ్రోగి ఆగిపోయింది. అది ఆగిన తరువాత కొంత ధైర్యం వచ్చింది. గుండె దడ. ఒణుకు కొద్దిగా తగ్గినట్లు అనిపించేయి తెల్లవారుఝామున చిన్న కునుకులాంటిది పట్టింది. తెలతెల వారుతుండగా తలుపులు దబదబ అని ఎవరో బాదుతుంటే తెలివి వచ్చి ఉలిక్కి పడింది. వెలుగును చూసేక. కొండంత ధైర్యం వచ్చింది సుశీలకి. క్రిందకి వచ్చి తలుపుతీసి చూస్తే గుమ్మంలో పాలవాడు నిల్చున్నాడు. "అదేమిటి రంగన్నా తలుపులు బాదుతున్నావు? కాలింగ్ బెల్ మ్రోగించవచ్చు కదా?" "అది పనిచెయ్యడం లేదమ్మా" అంటూ వెళ్ళిపోయాడు. "అది పనిచెయ్యడం లేదూ! ఆశ్చర్యంగా వుందే!" అనుకొని బెల్ నొక్కింది. అది నిజంగానే రెండు కాళ్ళు పెట్టింది. అది స్విచ్‌కి తగిలి నొక్కబడి కాలింగ్ బెల్ మ్రోగడం మొదలు పెట్టింది. సుశీల తలుపు తీసేసరికి అలికిడికి బల్లి బోర్డుని వదలి గోడమీదకి వెళ్ళిపోయింది. సుశీల తలుపువేసి పైకి ఎక్కబోతూవుంటే మళ్ళీ యధావిధిగా పురుగుకోసం బోర్డుదగ్గరకి వచ్చింది. మళ్ళీ బెల్ మ్రోగడం మొదలు పెట్టింది.

పనిచెయ్యడం లేదు. మరి రాత్రంతా అలా మ్రోగుతూనే వుంది. అనుకొని పదిగంటలు దాటుతుండగా ఫోన్ చేసి ఎలక్ట్రిషియన్‌ని పిలిపించింది. అతడు వచ్చి స్విచ్ బోర్డు విప్పేడు. విప్పుతూం చెటక పెద్దబల్లి దభీమని పడింది. అది చచ్చిపోయివుంది. ఆ వెంటనే సుశీలకి కాలింగ్ బెల్ తాలూకు మిస్టరీ అర్థం అయింది. తను రాత్రి ఆ బల్లిని బోర్డుకి దగ్గరగా చూసింది. బల్లి పురుగుని తినడానికి స్విచ్ బోర్డుకి-దానికి ఆనుకొని వున్న వైరుకి మధ్యనున్న జాగాలో ముందరి తలుపు తీసేసరికి అలికిడి- మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయింది. మూడవసారి కూడా అదే జరిగింది. అయితే సుశీల భయపడి తలుపు తియ్యడం మానేసింది. అయితే బల్లి కాళ్ళు లోపలి వైర్లకు తగిలి షాక్ కొట్టి బల్లి చచ్చిపోయింది. కాలింగ్ బెల్ మ్రోగడం ఆగిపోయింది. అది అడ్డుగా చచ్చిపోవడం వల్ల బెల్ పనిచెయ్యడం కూడా మానేసింది.

మిస్టరీ తెలిసిపోయినా రాత్రి కలిగిన భయం మాత్రం సుశీలకి వదలలేదు. రాత్రి అవుతూనే భయం పట్టుకుంది. భర్త వచ్చే వరకు ఇంక ఈ ఇంట్లో ఏమైనాసరే ఉండకూడదు అనుకొని అదే ఊళ్ళోవున్న తన అక్కగారి ఇంటికి వెళ్ళిపోయింది.

ధవళ కమల